నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

## వెన్నచర్ల గ్రామంలోని దేవాలయంలో సీతారామ కళ్యాణం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీత రామ కళ్యాణ మహోత్సవంలో బుధవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హజరైయ్యారు.అదేవిధంగా మండల మాజీ రైతు సమన్వ య సమితి అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కళ్యాణం ప్రజలు రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.ఆయన వెంట ఎంపీటీసీ రవి కుమార్, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌జి. పర్వతాలు, మాజీ ఎంపీటీసీ కర్ణ యాదవ్,యువ నాయకులు జంగం పెద్దరాజు ,రాజు,భాస్కర చారిగ్రామ పెద్దలు మాల పుల్లయ్య, నారాయణ గౌడ్,లింగోజీ,రాములు, కురుమయ్య ,పెద్ద కొత్తపల్లి మండలంలోని చంద్రకల్, పెద్ద కార్పాముల, వెన్న చర్ల, గంట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

## వాహనాల తనిఖీల్లో రెండు లక్షలు పట్టివేత

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు


నవతెలంగాణ- బాలానగర్



పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటిం చాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని రాజాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్ పేర్కొన్నారు..బుధవారం రాజాపూర్ మండలం లోని రంగారెడ్డి గూడా గ్రామ జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ బొలెరో వాహనంలో రెండు లక్షల రూపాయలకు పైగా లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. హైదరాబాదు నుండి ఆత్మకూరు వైపు వెళ్తున్న బొలెరో వాహనానికి చెందిన బిచ్చల్లి సహదేవ్ నాయుడు, అహ్మద్ పాషా వద్ద ఈ నగదు లభించినట్లు తెలిపారు.పట్టుబడ్డ నగదును మహబూబ్ నగర్ ఎన్నికల ఫిర్యాదు కమిటీకి పంపించినట్లు ఎస్ఐ రవి నాయక్ తెలిపారు. ఈ తనిఖీల్లో రాజాపూర్ పీఎస్ కు చెందిన పలువురు కానిస్టేబుల్స్ ఉన్నారు.

## చేతికి వచ్చిన పంట పాయే

- నీరు లేక ఎండిన వరి చేను
- కోత దశలో పశువులకు మేతయన
- చేసిన అప్పులు.. రైతన్నల తిప్పలు



నవతెలంగాణ- బాలానగర్

**చేతికి వచ్చిన పంట నీరు లేకఎండిపోవడంతో వరిచేను ఎండిపోవటంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో మార్చ్ ఒకటో వారం నుండి బోరుబావులలో నీటి మట్టం తగ్గిపోవడంతో చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో రైతన్నలు పశు వులకు మేతగా వాడు కుం టున్నారు. పశువులకు మేత లేక పాయే చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతన్నలు అంటున్నారు. పశువులు గొర్రెలు వలు మూగజీవాలు మేతలకు కొనుగోలు చేస్తున్నారు. గత 20 సంవ త్సరాల నుండి అడుగంటని బోరుబావులు ఈ సంవత్సరం అడుగంటి పోవటంతో రైతన్నలు 500 ఫీట్ల వరకు బోరుబావులు డ్రిల్ చేసినప్పటికీ చుక్క నీరు రాకపోవటంతో సాగు చేసిన బోరు పంటలు ఎండిపోయయని రైతులు అన్నారు.**

బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో దాదాపు నాలుగు వేలకు పైగా బోరుబాలు బోరుబావుల కింద రెండు ఎకరాలకు సాగుకు బదులు ఎకరా పొలమును సాగు చేసుకుని ఉన్నప్పటికీ ఆ ఎకరా పొలం కూడా ఎండిపోవడంతో చేసిన కష్టం ఫలితం రాకపోయే తో అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండలు మండుటెండలతో రైతులు సతమతమవుతున్నారు. మొక్కజొన్న .వరి తదితర కూరగాయల పంటలు మండుటెండలకు మాడి మాసయ్యాయి ఇప్పటికి కూడా అధికారులు సర్వే చేయలేకపోతున్నారు. ఎవరికి వారే యమునా తీరే అంటూ ఎన్నికల కోడ్ ఉందని అధికారులు కార్యాలయాలకు కూడా రావడం లేదని తెలిసింది.

## జోరుగా ఎన్నికల ప్రచారం.

- నువ్వా నేనా అంటున్నా అభ్యర్థులు
- మండుటెండల్లో జోరుగా ఎన్నికల ప్రచారం
- జోరందుకుంటున్న కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువత



నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు స్థానానికి మూడు పార్టీలు అభ్యర్థులు జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన చల్లా వంశీచందర్ రెడ్డి. బీజేపీ పార్టీకి చెందిన డీకే అరుణ. టీఆర్ఎస్ పార్టీకి చెందిన మన్య శ్రీనివాస్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో వివిధ మండలాలలో మండుటెండల్లో తిరిగి తమకే ఓటేయాలని ఆయా గ్రామాలలో జీపులను. వ్యాన్లను ప్రచారంలో నిమగ్నం చేశారు. ఈనెల 19న మహ బూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి నామినేషన్ వేస్తున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. హైదరాబాదు నుండి జడ్చర్ల వరకు హెలికాప్టర్ లో వచ్చి ఉదయం ఎనిమిది గంటలకు జడ్చర్ల నుండి ర్యాలీగా మహబూబ్ నగర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిసింది జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు ఎంపీటీసీలు జడ్పీటీసీల మాజీ సర్పంచులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి ముగ్గురు హిమాయమీలు పోటీపడుతున్నారు. ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ. ఇటు బీఆర్ఎస్ ముగ్గురు మధ్యన పోటీ జరగనున్నట్లు తెలుస్తోంది ముగ్గురు రెడ్డిలు కావడంతో నువ్వా నేనా అనే ధీమాతో ప్రచార చేస్తున్నారు.

**బీజేపీ అభ్యర్థి డీకే అరుణ :** కేంద్రంలో బిజెపి పార్టీ దేశంలో ఉంటుంది మహబూబ్నగర్ జిల్లాలో నేనుంటాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమని యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని ఈసారి మళ్ళీ దేశం దేశంలో ప్రధానమంత్రిని మోడీని చేయాలని ఆమె వివిధ గ్రామాలలో మండలాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో అన్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి :** మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ప్రజలకు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిం చాలని ఆ పార్టీకి చెందిన జడ్పీటీసీలు, ఎంపీపీలు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్లు

- ఈనెల 25 వరకు గడువు
- ఆర్వో కార్యాలయాల నందు భద్రత
- ఈనెల 25 వరకు గడువు
- నేడు బీజేపీ నుంచి డీకే అరుణ నామినేషన్




నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంటుకు 14 శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. ఏ సమాచారమైన అడిగిన వెంబడే ఆర్డీవోలు అందజేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్ల సమయం ఉన్నందున అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. అభ్యర్థి నామినేషన్ వేయడానికి తనతోపాటు మరో నలుగురికి అవకాశం ఉంటుంది. నామినేషన్ వేసే దగ్గర ఎటువంటి సంఘటనలో దొరకకుండా 144 సెక్షన్ విధించనున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్లు ఇప్పటికే



సమావేశమయ్యారు. వారి నుండి అనేక సలహాలు సూచనలు తీసుకొని ముందుకు కదులుతున్నారు.

గురువారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నారు. అంతకు ముందు నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు .ఏప్రిల్ 21వ ఆదివారం మినహా మిగతా రోజులలో నామినేషన్లను స్వీకరిస్తారు.. ఆర్‌వో కార్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉండే అవకాశాలున్నాయి. . . కార్యాలయానికి 100 మీటర్ల వరకు 3 వాహనాలను అనుమతిస్తారు. నామినేషన్ దాఖలు చేసే వ్యక్తితో పాటు ప్రతిపాదకుడు తప్పనిసరిగా రావాల్సి ఉంది.. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, పోటీలో నిలిచే అభ్యర్థులు సహకరించాలని కోరుతున్నారు.

**నేడు బీజేపీ నుంచి డికే అరుణ నామినేషన్**

మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ నామినేషన్ వేయనున్నారు. మిగితా కాంగ్రెస్ ,బీఆర్ ఎస్ అభ్యర్థులు 19న తర్వాత నామినేషన్లు వేసే అవకాశాలున్నాయి. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో బీజేపీ నుంచి భరత్ ,కాంగ్రెస్ నుంచి మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేసే అవకాశముంది. మహబూబ్‌నగర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీ చంద్ రెడ్డి , బీఆర్ఎస్ మన్నె శ్రీనివాస్ రెడ్డిలు నామినేషన్లు వేసే అవకాశముంది.

**సార్వత్రిక ఎన్నికల నామినేషన్లను ఈ నెల 18వ తేదీ ఉదయం 11గంటల నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నేడే విడుదల కానున్నది. ఎందుకు సంబంధించి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎక్కడా ఎటువంటి సాంకేతిక సమస్య రాకుండా రెండు రోజుల ముందు నుండే ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్లకు ఈ బాధ్యతలు అప్పగించారు.**



# రాముడి మాటున రాక్షస పాలన

- హస్తం మాదిగల నేస్తం
- తెలంగాణలో అప్రజాస్వామిక పాలనను అంతమొందించాలి
- నవతెలంగాణతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సతీష్‌మాదిగ



**దేశంలో రాముడి మాటున రాక్షస పాలన కొనసాగుతోంది. అప్రజాస్వామికంగా మనువాదంతో అమలు చేస్తూ... మంటలు లేపుతున్నారు. అందుకే మోడి పోవాలి రాహుల్ రావాలి. లౌకిక వాదానికి వెన్నుదన్నుగా నిలిచిన కాంగ్రెస్ ద్వారానే మత మైనార్టీలు, మహిళలకు రక్షణ కల్గుతుందని ప్రముఖ సామాజిక ఉద్యమ కారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవని సతీష్ మాదిగ అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలు ఆలోచించి మాదిగలతో పాటు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మత మైనార్టీ శక్తులు కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కపాడు కోవాలని నవతెలంగాణతో ఆయన అభి ప్రాయం వ్యక్తం చేశారు.ఆయన మాటల్లోనే**

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

**నవతెలంగాణ : మీరు అనతి కాలంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరి ఆరునెలల లోపే తిరిగి కాంగ్రెస్‌లో చేరారు ఎందుకని. బీజేపీ రాజకీయాలు మీకు నచ్చలేదా...**

**దేవని :** బీజేపీ జాతీయ పార్టీ అంటే కులమతాలకు అతీతంగా ప్రతి ఒకరిని సమానంగా చూస్తారని అనుకున్నా....కాని అక్కడ మనుధర్మశాస్త్రాన్ని అమలు చేస్తారని అనుకోలేదు. ముఖ్యంగా కులాలు మతాల పేరుతో మంటలు లేపే బీజేపీ పార్టీలో ఇముడ లేకపోయాను. ముఖ్యంగా వ్యక్తిపట్ల గౌరవం లేకుండా ఆత్మగౌరవం చంపుకుని పార్టీలో ఉండాలంటే నాకు మనుసు ఒప్పదు. తెలంగాణ ఉద్యమం కాంటే ముందు నుండే నేను సామాజిక ఉద్యమాలు చేసిన వాడిని అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాను.

**నవతెలంగాణ : రామ రాజ్యం తేస్తామని రాజ్యాంగం మార్చుతామని ప్రచారం పట్ల మీ అభిప్రాయం ఏమిటి ?**

**దేవని :** దేశంలో రాముడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. మేజార్టీ హిందువుల ఆరాధ్య దైవం అయిన రాముడి పట్ల అందరికి గౌరవం ఉంది. కాని రాముడి పేరుతో గుడి కట్టి ఓట్లడిగే దయనీయ స్థితి మన దేశంలో నెలకున్నది. మేము రాముడిని గౌరవిస్తాం. బీజేపీని ఓడిస్తాం. రాముడు వేరు రాజకీయాలు వేరు. కులమతాల కతీతంగా మన దేశంలో రాజకీయాలు ఉండాలి. లౌకిక తత్వం కాపాడ బడాలి.

**నవతెలంగాణ : కాంగ్రెస్‌కు ఈ దేశాన్ని పాలించే సామర్థ్యం లేదని బీజేపీ నాయకులు అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి**

**దేవని :** దేశ ప్రజల క్షేమమే జీవిత లక్ష్యంగా దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేసిన ఘనత రాహుల్‌గాంధికే దక్కింది. కాశీ నుంచి కన్యకుమారి వరకు పాదయాత్ర చేసి ఔరా అనిపించుకున్నారు.పాదయాత్రలో అనేక సమస్యలు వచ్చాయి. కేంద్రంలో అధికారంలోకి రాగానే మాదృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం కృషి చేస్తారు. రాహుల్ గాంధి కుటుంబంను ఒక సారి పరిశీలించండి. వారిది త్యాగాల కుటుంబం. 70 ఏళ్లపాటు ఈ దేశాన్ని కాంగ్రెస్ పాలించినా పేదల పక్షపాతి అని పేరుతెచ్చుకున్నారు. వందశాతం ఈ దేశాన్ని పాలించే నైతికత కాంగ్రెస్‌కే ఉంది.

**నవ : మూడో సారి మోడీ ప్రధాని అయితే జరిగే నష్టం ఏంటి ?**

**దేవని :** జరగరాని నష్టం జరిగిపోతుంది. రాజ్యాంగానికి బద్రత లేకుండా పోతుంది. ముఖ్యంగా రిజర్వేషన్లు ఎత్తేస్తారు. అంబానీలు, అదానీలకు ఈ దేశ సంపద దోచి పెడతారు. ప్రతి భారతీయుని ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పిన మోడీ 15 లక్షల కోట్ల ప్రజా ధనాన్ని లూటి చేసి విజయ మాల్యాను ఈ దేశ సరిహద్దులు దాటించారు. అందుకే మరోసారి మోడీని ప్రధాని గాకుండా అడ్డుకోవాలని కోరుతున్నాం.

**నవ : రాహుల్ గాంధి ప్రధాని అయితే ఏలాంటి అభివృద్ధి చేస్తారు ?**

**దేవని :** రాహుల్ గాంధి ప్రధాని అయితే రాజ్యాంగానికి బద్రత కల్పిస్తారు. ప్రజాస్వామాన్ని కాపాడుతారు.50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లను అమలు చేస్తారు. స్కిల్ డెవలప్‌మెంటు కింద ప్రతి నిరుద్యోగికి ఏటా లక్ష రూపాయలు అందజేస్తారు. మహిళలకు రూ. లక్ష, 30 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉపాధి కూలీలకు రోజుకు రూ. 4 వందలు అందేలా చర్యలు తీసుకుంటారు.

**నవ : మాదిగలకు ఎబీసీడీ వర్గీకరణ చేస్తామంటున్నారు కదా ?**

**దేవని :** ఇప్పుడు అధికారంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమే కదా.. రిజర్వేషన్లు చేస్తుంటే ఎవరు అడ్డుకున్నారు. కోర్టు కేసులు సాంకేతిక కారణాలు చూపి వర్గీకరణ వాయిదా వేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలోనే రిజర్వేషన్ల గురించి చర్యలు మొదలు పెట్టాం. కోర్టు కేసుల విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో పరిష్కారం చేస్తోంది. కచ్చితంగా మాదిగలకు తెలంగాణలో ఏదో గోప్ప అవకాశం రాబోతుందని నమ్ముతున్నాం.

**నవ : మందకృష్ణ మాదిగ బీజేపీకి ఓటు వేయాలని వేడుకుంటున్నారు కదా దీన్ని ఏలా చూడాలి**

**దేవని :** మా అన్న మందకృష్ణమాదిగ ఏడుపుతో మోడీ అంగి తడిసింది కాని మోడీ గుండె కరగలేదు. 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమానికి టీడీపీ, కాంగ్రెస్‌లు న వా క రిం చా ంఎ . ఉ ద్య మం లో భాగస్వామ్యం అయ్యాయి. మోడి పాలనలో ఎన్నో బిల్లులు ఆమోదం అయ్యాయి. 370 ఆర్టికల్ రద్దు, రైతు చట్టాలు, కార్మిక చట్టాల కుదింపు, పౌరసత్వ బిల్లు, మహిళా బిల్లు ఇలా అనేక బిల్లులు ఆమోదం పొందాయి. కాని వర్గీకరణ మాత్రం జరగలేదు. అందుకే బీజేపీ వర్గీకరణ అనేది నేతి బీరకాయలో నెయ్యి మాదిరిగానే ఉంటుంది. కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తేనే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందనే నమ్మకం మాకుంది. ఈసారి తెలంగాణలో 15 స్థానాలలో కాంగ్రెస్ గెలుస్తుందన్న నమ్మకం మాకున్నది. అందుకే మన ఎస్సీలు మాదిగ ఉపకులాలతో పాటు బీసీలు, మహిళలు, విద్యార్థులు, యువత కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతున్నాం.






నవతెలంగాణ-గండీడ్

శ్రీరామనవమిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని వెన్నచెడ్ చెరువు గుడిబండ పై ఉన్న శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం ఆవరణలో రామయ్య కల్యాణం కమనీయంలా సాగింది.భాజాభజంత్రీలు,వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సీతా రాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహో త్సవానికి విచ్చేసిన భక్తులకు సేవా రత్న అవార్డు గ్రహీత వెన్నచెడ్ గ్రామానికి చెందిన వెన్న ఈశ్వరప్ప అన్నదానం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ శాంతిరంగ్యమాజీ వైస్ఎంపీపీ రాధారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల:** జడ్చర్ల కేంద్రంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు జడ్చర్ల లో వివిధ దేవాలయాలలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హజరైయ్యారు.అదేవిధంగా జడ్చర్ల కేంద్రంలోని రామ్ మందిర్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, పాత బజార్ హనుమాన్ దేవాలయం, లక్ష్మీనగర్ శ్రీ సీత రామాంజనేయ దేవాలయం, విజయనగర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, ఇండస్ట్రియల్ కాలనీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, కావేరమ్మపేటలో అనిరుధ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**జడ్చర్ల :** జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారిని ఊరేగింపు చేశారు.అలాగే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ :**మండల కేంద్రంతోపాటు వాడియాల, బోయిన్పల్లి, కొత్తూరు, మల్లాపూర్ ,రాణి పేట ,వల్లభరావుపల్లి, వస్పుల, బైరంపల్లి, కంచనపల్లి ,తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆ గ్రామాలలో సీతారాములను ప్రధాన వీధిలో గుంట ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిలో , తదితరులు పాల్గొన్నారు.

**బాలానగర్ :** గ్రామ గ్రామాన సీతారామ కళ్యాణం ఉత్సవం బుధవారం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు ఆయా హనుమాన్ దేవాలయం ఎదుట కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు





,బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్. టి లక్ష్మీనారాయణ. వీ శరణమయ్య. రమేష్ గుప్తా పలువురు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

**రాజాపూర్ :** రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామపంచాయతీలో గల శ్రీ రామాలయంలో బుధవారం రాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, నరసింహ, గ్రామ పెద్దలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**మహమ్మదాబాద్:** సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా మండల కేంద్రంతోపాటు గాదిర్యాల్ గ్రామంలో బుధవారం రామ మందిరాలను అందంగా అలంకరించి కన్నుల పండుగగా సీతాదేవి శ్రీరాముడి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని రామాలయంలోని ఆలయ ధర్మకర్త మాజీ పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,వనజ దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన చేశారు.సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ రుద్రా రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఎం నారాయణ,మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి,కమతం శ్రీరామ్ రెడ్డి, ప్రదీప్ కుమార్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
వనపర్తి
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

## పార్లమెంట్ ఎన్నికలకు విరాళం అందజేత




నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నిమిత్తం వనపర్తి జిల్లా క మిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కేంద్రానికి విరాళం అందజేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ తెలి పారు. జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో సీపీఐ(ఎం) ముఖ్య నాయకుల సమావేశం అనంతరం అందరూ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీకి రూ.5700 రూపాయలను అందజేసినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు : ఎమ్మెల్యే



నవతెలంగాణ వనపర్తి : పట్టుదలతో దేన్నైనా సాధించవచ్చునని, బండలా గుడు పోటీల ద్వారా నిరూపించవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి సంద ర్భంగా బుధవారం వనపర్తి మండలం చిన గుంటపల్లి గ్రామంలో నిర్వహించిన బండలాగులు పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పోటీలను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగుడు పోటీలు పట్టుదలకు నిదర్శనమని, గ్రామాలలో ఇలాంటి బండలాగుడు పోటీలు తగ్గిపోతున్నాయని , ఇలాంటి పోటీలకు ఎంతో ఆదరణ ఉందని , ఆసక్తిగల వ్యక్తులు ఇలాంటి పోటీలను గ్రామాల్లో నిర్వహిస్తే ఒక పండగ వాతావరణం నెలకొని ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లిన ఆయన ముం దుగా గ్రామంలోని ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు మండలాలు పోటీ కార్యక్రమా.. నిర్వాహకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కాంగ్రెస్ కార్యకర్త మృతి



నవతెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొందిపర్ల గోవింద్ యాదవ్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గూడెం గ్రామానికి వెళ్లి గోవింద్ భౌతికకాయానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తనకు ఎంతోగానో నమ్మకమైన వ్యక్తి మరణించడంతో మంత్రి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మరియు రామచంద్ర రెడ్డి కృష్ణ ప్రసాద్ యాదవ్ బీచుపల్లి యాదవ్ చిదంబ రెడ్డి ఈదన్న యాదవ్ చంద్రశేఖర్ యాదవ్ వడ్డేమాన్ బిచ్చన్నకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## మెమెంటో అందజేత



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి శివకుమార్ ఎస్ఐ నరేందర్‌కి సేవా సమితి ఇదివరకు చేసిన కార్యక్రమాలకు సహకరించి నందుకుగాను సేవా సమితి సభ్యులు మెమోరండం ,పుస్తకం తో సత్కరించారు. పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాల నిర్వహకులకు మెమోరాండం పుస్తకంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బాలు ,శ్రీనివాసులు, మనవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో ఆత్మకూరు ఆణిముత్యం

- సైయిదా ముఫాసిర్, ఆల్ ఇండియా 278వ ర్యాంకు

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టడానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు సయ్యద్ ఖాసిం అతని మనవరాలు అగు సయిదా ముఫాషీర్ ,2023 నిర్వహించిన యుపిఎస్సి పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి ,ఇట్టి ఫలితాలలో జాతీయస్థాయిలో 278వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు.

## శ్రీరామనవమి పూజలు..



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ సంస్థానా దీషులు, శ్రీరామ్ భూపాల్ దొర స్వ గ్రామమైన ఆమ్మాపురం గ్రామంలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ్ భూపాల్ వారి ఇంట్లో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మహబూబ్నగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి దంపతులు, టీపీసీసీ అధ్యక్షులు కే నాగరాజు గౌడ్ ,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు నాగేశ్వరరావు, శ్రీకాంత్ ,వంశి కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



మదనాపురం : మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొలు, కొన్నూర్, రామన్ పాడ్, దంతనూర్, కొత్తపల్లి తదితర గ్రామాలలో బుదవారం శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో సీతారాములకి పట్టు వస్త్రాలను తీసుకువచ్చి కల్యాణం జరిపించారు. అనంతరం ఉత్సవాలను జరిపారు. గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అన్నదానం చేసి పండుగ వేడుకలను జరిపారు. శ్రీరామనవమి సందర్భంగా మండల ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ పాలనలో పార్లమెంటరీ వ్యవస్థ నిర్వీర్యం

- గద్దె దించకపోతే రాజ్యాంగ విధ్వంసం
- వామపక్ష లౌకిక శక్తులను పార్లమెంటుకు పంపాలి
- సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- వనపర్తి లో వామపక్షాల జిల్లా సదస్సు




వనపర్తి : గత పదేళ్ల మోడీ పాలనలో పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన పార్లమెంటులో కనీసం ఏడాదిలో 50 రోజులు కూడా పార్లమెంటును నడపక పోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో వామపక్షాల జిల్లా సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, సీపీఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి లు హాజరై ప్రసంగించారు.

బీజేపీ మరోసారి పార్లమెంటు ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, అందుకు దేశ వ్యాప్తంగా 400 సీట్లు తమకు అప్పగించాలని ఆ పార్టీ ఎంపీలు, ప్రధాని బహిరంగంగానే చెప్పడం వారి పాలనకు నిదర్శనం అన్నారు. ప్రతి ఏడాది135 రోజులు తగ్గకుండా పార్లమెంటు సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని, బిజెపి ప్రభుత్వం వచ్చాక ఏడాదికి కనీసం 50 రోజులు కూడా నిర్వహించలేదని తెలిపారు. ఈ పదేళ్ల కాలంలో 13 శాతం బిల్లులు తప్ప, మిగతావి పార్లమెంట్ ఆమోదం లేకుండానే అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మణిపూర్ ఘటనలో మతాల మధ్య చిచ్చు రేపి, గిరిజనుల భూములు దారా దత్తం చేయాలని దాడులు చేశారన్నారు. అందుకు ఎదురు తిరిగిన గిరిజనులపై ప్రభుత్వమే దాడులకు పురిగొల్పిందన్నారు. అందులో భాగంగానే మహిళలపై అత్యాచారాలు, నగ్న ప్రదర్శనలు, హత్యలు వంటి ఘటనలు చోటు చేసుకున్నాయని, వాటిపై పార్లమెంటులో చర్చిం చాలంటే ప్రధాని స్పందించలేదన్నారు. మణిపూర్ ఘటనపైనే ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నిస్తే 146 మందిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేశారని, ఇది దేశ చరిత్రలోనే సిగ్గుపడాల్సిన అంశం అన్నారు. ఈ ఘటనపై చర్చించ డానికి ప్రతిపక్షాలు ప్రధానమంత్రి పై అవిశ్వాసం తీర్మానం పెట్టినా బిజెపి ప్రభుత్వం స్పందించలేదన్నారు. కార్పొరేషన్ శక్తులను పెంచి పోషించేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకొని అదేపనిగా పని చేసిందన్నారు. పత్రికా స్వేచ్ఛ లేని దేశాల్లో భారతదేశంలో 161 స్థానానికి దిగజారిందని విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ పార్లమెంటులో దోపిడీపై, పేదరికంపై ఏనాడూ చర్చ పెట్టలేదన్నారు. పార్లమెంటులోనూ బయట ఎవరైనా ప్రశ్నిస్తే ఉపా చట్టం కేసులు అందరిపై పెడుతున్నారన్నారు. దేశద్రోహులపై పెట్టాల్సిన ఉపా చట్టం కేసులు ఇలా ప్రతిపక్షాలపై పెట్టి నిరంకుశ పాలనకు దారితీస్తోందన్నారు. ప్రొఫెసర్ సాయి బాబా పై రాజద్రోహం కేసు పెట్టి 10 సంవత్సరాలు జైలులో పెట్టారన్నారు. కేసులతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కూడా నానాఇబ్బందులు పెడుతున్నారని విమ ర్శించారు. ఇంకా విచిత్రంగా ఎఫ్ఐఆర్లో పేర్లు లేకుండా 40, 50 మందికి పైగా జైలులో ఉంచారని చెప్పారు. ఇలాంటి ప్రమాదకర చట్టాలను బిజెపి చేస్తోందని అన్నారు. బిజెపి అధికారం లోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తున్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నక్సలిజం లేకుండా చేస్తామంటూ అడవులను చుట్టుముట్టి వామపక్ష సిద్ధాంతం కలిగిన వారిని నిర్దాక్షిణ్యంగా పిట్టల్లా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపద, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు అప్పగించే స్తోందన్నారు. ఇలాంటి చర్యల వల్ల ఎంతోమంది రైతులు వారి పొలాల్లోనే నిరంతర కూలీలుగా మారారని తెలిపారు. కార్మిక వర్గ పోరాటానికి వ్యతిరేకంగా చట్టాలు చేసిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దె దించేందుకు వామ పక్షాలు ఐక్యంగా ఓటు బ్యాంకు ను కూడగట్టాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వమంటే చేతగాని ప్రభుత్వం, వేలకోట్ల ప్రైవేట్ సంస్థల అప్పులను మాఫీ చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టం పరిధిలో పనిచేసే కూలీలకు పని దినాలు కూలీ రేట్లు పెంచకుండా గతం కంటే నిధులను తగ్గించిందని విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరను ఇవ్వలేదని తెలిపారు. దేశంలో బిజెపి కాంగ్రెస్లకు ప్రధాన శత్రువు ఒక్క కమ్యూనిస్టులేనని, అది ఆ పార్టీలకు స్పష్టంగా తెలుసన్నారు. దేశంలో శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా మాట్లాడిన కమ్యూనిస్టులందరిపై కేసులు పెట్టి దాడులు చేయిస్తుందన్నారు. దేశంలో హిందూ వ్యవస్థ కలుషితం అయ్యిందంటూ కులవర్ణ వ్యవస్థలను పెంచి పోషించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం చూస్తు న్నాయన్నారు. అందుకే బహిరంగంగానే రాజ్యాంగాన్ని మార్చాలంటూ చర్చను లేవనెత్తినట్లు గుర్తు చేశారు. హిందువులు ఎవరైనా మతం మారాలంటే కుదరదు అంటూ చట్టం చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి సిద్ధాంత పరంగా ఆర్ఎస్ఎస్, కమ్యూనిస్టులకు మాత్రమే వైరుధ్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఊరికి ఒక్కడున్న కమ్యూని స్టుగానే బిజెపిని సిద్ధాంతపరంగా ఎదుర్కో గల సత్తా ఎర్రజెండాకు ఉందన్నారు. మిగతా పార్టీలకు సిద్ధాంతాలు లేవని, కమ్యూనిస్టులకు మాత్రమే సైద్ధాంతిక ఘర్షణ ఉంటుందన్నారు. లౌకిక శక్తులతో కలిసి బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులే నేడు రాజకీయాల్లోకి వస్తున్నారని, ఓటు డబ్బు కిందికి మారిపోయింది అన్నారు. ఓటు అమ్ముకునే వారితోపాటు ప్రజలను చైతన్యం చేసి వారికి బీజేపీ వల్ల కలిగే నష్టాన్ని తెలియజే యాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసిన ఎందరో నాయకులు, వ్యవస్థలపై ఈ బీజేపీ ప్రభుత్వం సీబీఐ ఈడీ సంస్థలతో దాడి చేయిస్తుందన్నారు. అం దులో భాగంగానే ఢిల్లీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్‌ను, తెలంగాణలో కవితను ఇతర ప్రాం తాల్లో మరికొందరి నాయకులను కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క ఈడీ గాని, సీబీఐ దాడులు గాని జరగడం లేదని చెప్పారు. చివ రికి న్యాయమూర్తులను కలుషితం చేసి బీజేపీ అనుకూ లంగాతీర్పులు ఇచ్చేలా మోడీ ప్రభావితం చేశారన్నారు. బీజేపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ప్రజా సమస్యల పరిష్కా రానికి ఏ మాత్రం స్పష్టమైన విధానాలు చూపలేదని విమర్శిం చారు. కార్మికుల హక్కుల కాలరాస్తూ రైతుల ఉద్యమాలను అణిచివేస్తున్న మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే నిర్బంధ కాండ పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అవినీతి పాలన ఉన్నంతకాలం కమ్యూనిస్టులకు ప్రజా సమస్యలపై పోరాడే సత్తా ఉందని చెప్పారు. మతపరమైన, కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను రూపొందించిన బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. అలాగే తెలంగాణలో 14 సీట్లను గెలిచేందుకు లౌకిక శక్తుల ఐక్యమత్యానికి కమ్యూనిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బార్ , జి ఎస్ గోపి, బాల్ రెడ్డి, లక్ష్మి మేకల ఆంజనేయులు, సీపీఐ(ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు ప్రసాదు, రాజన్న, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి..దంతనూర్ బీఆర్ఎస్ శ్రేణులు

- ఆహ్వానించిన జీఎంఆర్, చల్లా వంశీ

మదనాపురం: మండలంలోని దంతనూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న తెలిపారు.కొత్తకోట మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో చేరారన్నారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు వెంకటన్న మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని భావించి దంతనూర్ బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ లోకి వచ్చినట్లు సూచించారు.చేరిన వారిలో గ్రామ నాయకులు ఆంజనేయులు గౌడ్,నారాయణ,బేరి ఆంజనేయులు, దారమొని కృష్ణ,చుక్క చంద్రన్న,కానమొని వెంకటన్న,లక్ష్మి నారాయణ,గొల్ల కురుమూర్తి,వాకిట మధు,సేవకుల వెంకటేష్,చుక్క వెంకటేష్,అరుణ్ కుమార్ గౌడ్,గొల్ల మధు ఉన్నారన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,ఆయా మండలాల, గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తా : ప్రగతి




పెబ్బేరు : ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తమ వంతు కృషి చేస్తానని ప్రగతి తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు పర్యవేక్షణలో , ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఆది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో TRAIN THE TRAINER Work Shop-138 Batch ని విజయవంతంగా ముగించుకొని అటెండెన్స్, అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, వారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చు కోవడం జరిగిందని, అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనభరిచేటట్లు, వారు మానసికంగా ఒత్తిడికీ లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధిం చాలనుకుంటున్నరో దానిపై అవగాహన కల్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తమ వంతు కృషి చేస్తానని ప్రగతి తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావుకీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆది నారాయణ రెడ్డికీ, ఇంచార్జెస్ బ్రహ్మానంద, కిషోర్ రెడ్డికీ, కో- ఆర్డినేటర్స్ ఛక్రి, రవీంద్రకీ, మెంటర్స్‌కీ ఈ సందర్భంగా ప్రగతి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా రాములోరి కల్యాణం





నవతెలంగాణ వనపర్తి : ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయుడు శ్రీరాముడు అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో గోపాల్పేట్ మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వేడుకల అనం తరం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలిపారు. పితృ హక్కు, ప్రజా హక్కు పాలకుడు శ్రీరాముడు అన్నారు. రాజులు చారిత్రక వ్యవస్థ ఉన్న కాలంలోనూ సత్యం, న్యాయం, ధర్మంతో ప్రజల మాటకు విలువనిస్తూ ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయడు శ్రీరాముడు అన్నారు. ఆయన పాలన అప్పటికి, ఇప్పటికీ ఆదర్శ ప్రాయమేనన్నారు. మనం ఉన్న ఈ ప్రజాస్వామ్య పాలన కాలంలో ప్రజలకు మరింత జవాబుదారీతనంతో పాలన అందించాలన్నారు. ఇంద్రమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితమైన జవాబుదారి తనంతో ఉందన్నారు. ఆ సీతారాముల అనుగ్రహంతో వనపర్తి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గోపాల్ పేట్ కాంగ్రెస్ ఇన్చార్జి సత్యశీలా రెడ్డి, గోపాల్పేట్ టౌన్ అధ్యక్షులు శివన్న, జెడ్పీటీసీ భార్గవి, మాజీ ఎంపిటిసి బాలయ్య మేస్త్రి, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, పార్వు, వెంకటయ్య, అనుమండ్ల గడ్డ బాలయ్య, శివాలు ,వెంకట్ రెడ్డి, గాజుల కొండమ్మ, గోపాల్ పేట్ మండలం ప్రజలు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు గోపాల్ దీన్నే, వల్లభాపురం, గోవర్ధనగిరి పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. గోవర్ధనగిరి, వల్లభాపురం గ్రామాలలో శ్రీరామనవమి వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పూజా కార్యక్రమంలో పాల్గొని సీతా రాముల కు అక్షింతలు వేశారు వేద పండితుల పూజారుల చేత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మంత్రి జూ పల్లి కృష్ణారావును పూజారులు శాలువాతో సన్మా నించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొల్లాపూర్ నియో జకవర్గ ప్రజలు సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు వల్లభాపురం నారా యణరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాములోరి కళ్యాణంలో అశేష జనం పాల్గొన్నారు. పెబ్బేర్ హిందూ సంఘంల ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నుంచి ఉదయం 8 గంటలకు "ఇం టింటా భజన బిమన ఇంట్లో భజన" కార్యక్రమం ప్రారంభించి అక్కడి నుంచి షిరిడి సాయిబాబా, అయ్యప్ప స్వామి వారి గంధోత్సవం ప్రారం భమై భజన కీర్తనలతో సీతారాములు వారి ఉత్సవ విగ్ర హాలను ఊరేగింపుగా శ్రీ వీరంపేట హనుమాన్ దేవసా నానికి తీసుకొచ్చి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా భజన-మనింట్లో భజన కార్యక్రమం ఏర్పాటు చేసిన వారికి మొక్కను,కాషాయపు ధ్వజం అందజేశారు. శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ వారు సీతా రాముల కళ్యాణోత్సవం సందర్భంగా "హైందవ సాంప్ర దాయం హిందూ క్యాలెండర్" ను "పెబ్బేర్ హిందూ జాగృతం" వారిచే ఆవిష్కరించారు. అనంతరం స్వామివారికి వందలాది భక్తుల మధ్యలో రామయ్య నామంతో, వేదమంత్రాలతో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది.... అలాగే శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కూడా సీతారాముల కల్యాణోత్సవం "తొండ. ఆంజనేయులు" ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.... నూతన రామాలయంలో కూడా "శ్రీరామ్ యూత్" సభ్యులు రాములవారికి కల్యాణోత్సవం జరిపించారు. మండలంలోని పలు గ్రామాలలో రామాలయంలో అంగరంగ వైభవంగా గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహి ంచారు.... సీతారాములు కళ్యాణం చూడటానికి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.



చిన్నంబావి : మండలంలోని వెలుగొండ గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి పర్వదిన వేడుకలను జరుపు కున్నారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు చిన్నంబావి మండల యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ రామాలయంలోని రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని మండల ప్రజలు సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని పాడిపంటలు మంచిగా పండాలని ఆ ఆ దేవుని కోరారుఈ కార్యక్రమంలో చిన్నంబాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి చిదంబరం రెడ్డి గజ్జ ఈదన్న యాదవ్ యూత్ కాంగ్రెస్ లీడర్ ప్రకాష్ శివ మల్లయ్య భోగ్యం రమేష్ సన్నజాజుల సురేందర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కాంగ్రెస్ నాయకులు.. గ్రామ యువకులు.పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలం పరిధిలోని మూలమల్ల గ్రామంలో బుధవారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా 2 బండ్ల ఎద్దుల గిరక పోటీలను మూలమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో 20 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఈ గిరక పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఇంకా గిరిక పోటీలు కొనసాగుతున్నాయి



## తిరుపతిరెడ్డికి ఘన సన్మానం..



నవతెలంగాణ వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనుముల తిరుపతిరెడ్డి నీ వెల్దండ మండలానికి విచ్చేసిన సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో ఘన స్వాగతం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , కాంగ్రెస్ నాయకుల సంజీవ్ యాదవ్, జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్ , నారాయణ నాయక్, అలీ , శ్రీనివాస్ రెడ్డి, అలీమ్ , తిరుపతి రెడ్డి , కృష్ణ ముదిరాజ్ , ఎర్ర శ్రీను, రమేష్, కిష్టల్, మల్లేష్, రాజు యాదవ్ , రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## చలి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ బస్టాండ్ లో గ్రామ యువకుల తో కలిసి పరమేశ్వర్. గణేష్ నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో నీటి సమస్య ఉందని బాటసారులకు ఇబ్బంది కలగకుండా నీటి సరఫరా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, నీటిని వృధా చేయకుండా గ్రామ ప్రజలు మరియు ఇతర ప్రాంతాల వారు వినియోగించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పసుపుల పరమేష్, గణేష్ నాయుడు, బండి సుబ్బయ్య, దాసరి కృష్ణయ్య, చందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీలోకి మంద జగన్నాథం చేరిక

నవతెలంగాణ - కందనూలు



బీఎస్పీ అధినేత్రి గౌ. మాయావతి సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరిన సీనియర్ పార్లమె ంటేరియన్ (4 సార్లు ఎంపీ), సీని యర్ రాజకీయ నాయకులు, బడుగు బలహీన వర్గాల గొంతుక మందా జగన్నాథం. ఇ కార్యక్ర మంలో బిఎస్పీ పార్టీ నేషనల్ కో - ఆర్డినేటర్ శ్రీ.రాంజీ గౌతమ్ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పాల్గొన్నారు.

## గడ్డివాముల దగ్ధం



నవతెలంగాణ- బిజినేపల్లి.

మండలంలోని చిన్న పీరుతాండ గ్రామపంచాయతీ పరిధిలోని డాకుతాండకు చెందిన పీక్ల నాయక్ కు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధం అయ్యింది ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బీడీ తాగి వేయడంతో ఆ గడ్డివాము అంటుకొని పూర్తిగా కాలిపోయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు దాదాపుగా రెండు లక్షల విలువైన గడ్డివాము బూడిద పాలు అయ్యిందని బాధితుడు ఆందోళన వ్యక్తం చేశారు బాధితుడికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ సాలి హనుమాన్ నాయక్ గోవింద నాయక్ తండావాసులు కోరారు

**తాడూర్** :ప్రమాదవశాత్తు గడ్డి వామి దగ్ధం తాడూరు మండల కేంద్రంలోని కమిటీ హాల్ దగ్గర మీసాల సామేలు రైతుకు సంబంధించిన రెండు ట్రాక్టర్ల గడ్డి దగ్ధమైంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సామేలు అనే రైతు ట్రాక్టర్ తో గన్యాకుల నుంచి తాడూరుకు గడ్డి కొనుగోలు చేసి తెస్తున్న క్రమంలో దొడ్డిలో వేస్తున్నప్పుడు మంటలు చెలరేగాయి గడ్డితోపాటు ట్రాక్టర్లుకు నిప్పు అంటుకుంది గ్రామస్తులు అతి కష్టం మీద ట్రాక్టర్ మంటలు ఆరిపారు రైతుకు దాదాపు 25 వేల నష్టం వాటిల్లింది ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని రైతు వేడుకుంటున్నాడు

## మాదిగలకు ఒక్క సీటు ఇవ్వరా

**- మాదిగ సోదరులు ఆలోచించండి: డా ఆర్ఎస్పి**



నవ తెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎస్సీ రిజర్వుడ్ పార్లమెంట్ స్థానాలకు అత్యధిక జనాభా గల (70శాతం మాదిగలు, 30శాతం మాలలు ) మాదిగలకు కాంగ్రెస్ ఒక్క ఎంపీ టికెట్టు కూడ కేటాయించకుండా మోసం చేసిందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పట్టణంలో నిర్వహించిన మాదిగల రాజకీయ ఐక్య వేదిక అధ్వర్యంలో జరిగిన బహుజన మహనీయుల జయంతి ఉత్సవాల సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎస్సీ స్థానాలలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా చేసి, మాదిగల ఎస్సీ వర్గీకరణ డిమాండ్ పరిష్కారం కాకుండా మోసం చేయడానికే ఈ ఎత్తుగడ అని, అందుకే మాదిగ సోదరులు మే 13న జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందని మాదిగ ఐక్యవేదిక నాయకులు కాంగ్రెస్ వైఖరిని సభాముఖంగా ఖండించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు మాదిగలు ఎవరూ ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజ్ , బిజినపల్లి ఎంపీటీసీ మంగి విజయ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మీసాల రామన్న పాల్గొన్నారు.

## కుచేలుడుకి ఘన సన్మానం..

**వెల్దండ** : మండల పరిధిలోని చెదురు పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ భారత సైనికుడు పదవీ విరమణ పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలో బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామంలోని రాజకీయ నాయకులు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పదవి విరమణ పొందిన కుచేలుడిని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల మీదుగా ఊరేగింపుగా సన్మానిస్తూ భారత సైనికుల సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
# నాగర్‌కర్నూల్
3
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com


## అనుమతులు ఉంటేనే ప్లాట్లు విక్రయించాలి

- అనుమతులు లేకుండా ప్లాట్లు చేస్తే చర్యలు తప్పవు.
- డిఎల్పీవో శ్యాంసుందర్.

నవతెలంగాణ - ఊరుకొండ

ఎలాంటి అనుమతులు లేకుండా కొత్త కొత్త వెంచర్లు ఏర్పాటు చేయడం.. అనుమతులు రాకుండానే ప్లాట్లు విక్రయించడం సరికాదని..అనుమతులు ఉంటేనే ప్లాట్లు విక్రయించాలని డిఎల్పిఓ శ్యాంసుందర్ అన్నారు. ఊర్కొండ మండల కేంద్రంలోని సర్వే నెంబర్లు 401, 402 లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ వెంచర్ ను కల్వకుర్తి డి ఎల్ పి ఓ శ్యాంసుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ఎస్వీ వెంచర్ లో 16 ఎకరాలకు మాత్రమే టీఎల్పీ నంబర్ రావడం జరిగిందని తెలిపారు. అనుమతులు ఉన్న వాటిని మాత్రమే విక్రయించాలని, అనుమతులు లేని వాటిని విక్రయించ కూడదని వెంచర్ యాజమాన్యానికి, నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ప్లాట్ లు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డి ఎల్ పి ఓ వెంట ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మోతిలాల్ తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**బారి కెడ్లు, పోలీస్ బందోబస్తు..**

నవతెలంగాణ- అచ్చంపేట

లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన అప్పటినుంచి. అన్ని శాఖల అధికారులు ఎలక్షన్ కమిషన్ పరిధిలోకి రావడం జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలోని నాగర్కర్నూలు మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం వర్గాలలో 18 నుంచి 25 వరకు అభ్యర్థుల నుండి నేటి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు స్వరవం సిద్ధం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోనే రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయడంతో ప్రధాన గేటు ముందు బారికేడ్లు, పోలీస్ భద్రత వ్యవస్థ పటిష్టం చేస్తారు. ఎన్నికల అధికారి చాంబర్ నుంచి 100 మీటర్ల నుంచి 300 మీటర్ల వరకు భారీ పోలీస్ బందోబస్తు మూడంచెల పోలీసు వ్యవస్థ మధ్యలో నామినేషన్ల ప్రక్రియ ఉంటుంది.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. కలెక్టరేట్ ఉద్యోగులు కచ్చితంగా తమ ఐడెంటి కార్డులను చూపిస్తూ విధులకు హాజరు కావలసి ఉంటుంది. సందర్శకులకు మధ్యాహ్నం 3 గంటల వరకు ఎలాంటి అవకాశం ఉండదు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి అల్లర్లు , గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తారు. అభ్యర్థుల ర్యాలీలను , వాహనాలను 100మీటర్ల లోపే నిలుపుదల చేస్తారు. అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే లోనికి ప్రవేశం ఉంటుంది. ప్రతి అంశాన్ని వీడియో, ఫోటో తియడం జరుగుతుంది. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గద్వాల, వనపర్తి, అలంపూర్, కొల్లాపూర్ నాగర్ కర్నూల్ , కల్వకుర్తి , అచ్చంపేట నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 14 లక్షల 77, 300 ఓటర్లు ఉన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎస్సీ రిజర్వుడు కు కేటాయించారు. ఎంపీ అభ్యర్థులు రూ .12500 /- రూపా యలు డిపాజిట్ చేయవలసి ఉంటుంది. అభ్యర్థులు నూతనంగా బ్యాంకులో అకౌంట్ తీసిన పాస్ పుస్తకం కచ్చితంగా వెంటనే తీసుకురావాల్సి ఉంటుంది. నేర చరిత్ర ఉన్న అభ్యర్థులు వివరాలు ఎన్నికల అధికారికి వెల్లడించాలి.ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయవలసి ఉంటుంది.



**వీరే అభ్యర్థులు**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థులుగా రాజకీయ పార్టీలు ఇంతకుముందే ప్రకటించాయి. భారత రాష్ట్ర సమితి నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ మల్లురవి, భారతీయ జనతా పార్టీ నుండి భరత్ ప్రసాద్ పోటీ చేయనున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా నామినేషన్లు వేసే పరిస్థితులు ఉన్నాయి.

**ఏ నామినేషన్ల షెడ్యూలు**

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
18వ తేది గురువారం
నామినేషన్ల స్వీకరణ
చివరి తేదీ 25వ తేది గురువారం.
నామినేషన్ల పరిశీలన 26 వ తేది శుక్రవారం.
నామినేషన్ల ఉపసంహరణ
29వ తేదీ సోమవారం
పోలింగ్ తేదీ మే 13.

## కానరాని పల్లె వెలుగు బస్సు

**ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థులు**




నవ తెలంగాణ - వంగూరు

కల్వకుర్తి నుండి ఉమ్మాపూర్ డిండి వెళ్లే పల్లె వెలుగు బస్సు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. వంగూరు మండలంలోని తిప్పారెడ్డిపల్లి గాజరా నిజాంబాద్ ఉమ్మాపూర్ ఉప్పలపాడు మాచినోని పల్లి వెంకటాపూర్ గ్రామాల విద్యార్థులు బస్సు వస్తేనే చదువుకోవడానికి పాఠశాలకు వెళ్లాలి, కానీ బస్సు రాని రోజు ఇన్ని గ్రామాల విద్యార్థులు బడి బందు చేసుకోవాలి లేకపోతే కాలినడక తప్పడం లేదు అని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఐదు, ఆరు గ్రామాల ప్రజలు అక్కడ డిండి ఇక్కడ కల్వకుర్తి వెళ్లాలి అంటే బస్సు వస్తే తప్ప ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని మా గ్రామాలకు బస్సు రావడానికి అధికారులు కానీ పాలకులు కానీ పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ ఉన్న ఎక్కడికైనా సజావుగా వెళ్లి వస్తున్నారు. ఏ వాహనాలు లేని మా కష్టాలు ఎవరికి తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాకపోతే మా విద్యార్థుల యొక్క చదువులు కొనసాగేది ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# కళ్యాణం.. కమనీయం..

- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తంగిరాల మాధవి దేవి, హనుమంత్ రెడ్డి దంపతులు...
- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, సరిత దంపతులు.. ఎమ్మెల్సీ కే. దామోదర్ రెడ్డి హాజరు
- భక్తులకు అన్నదానాలు
- కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం.
- అలరించిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ- కందనూలు

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కందాడ వరదరాజన్ అయ్యంగార్ వేద పండిత అర్చక బృందం వారిచే ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కుచ్ కుల్లా రాజేష్ రెడ్డి దంపతులు, హైకోర్టు న్యాయమూర్తి తంగిరాల మాధవి దేవి హనుమంత్ రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.నాగర్ కర్నూలు మున్నూరు కాపు సంఘం వారిచే అన్నప్రసాద వితరణ పాల్గొన్న భక్తులందరికీ చేశారు.బిజెపి శాఖ వారు లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య ,వివిధ స్వచ్ఛంద సంస్థల వారు పండ్లు,మజ్జిగ, త్రాగునీరు,భక్తులకు ప్రత్యేక శిబిరారంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేద పండిత అర్చక బృందం సభ్యులు కందాడై శ్రీనివాసచార్యులు, చక్రవర్తి శ్రీనివాసచార్యులు, అజయ్ కుమార్,వి.వరుణ్, తిరువెంగళం చార్యులు, మధుకర్,కందాడై వెంకటరమన్ కందాడై వేణుగోపాల్, శ్రీనివాసచారి,రామాలయ నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు,అర్థం రవీందర్,భజన మండలి సభ్యులు,కోలాట సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు హరిబాబు,గణేష్ బృంద సభ్యులు హకీమ్ సుదర్శన్,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,మహిళా సభ్యులు, సత్యసాయి కమిటీ సభ్యులు,పోలీస్ శాఖ,వివిధ ప్రాంతాల భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

**వంగూరు** : వంగూరు మండల కేంద్రంతో పాటు కొండారెడ్డిపల్లి రంగాపూర్ వెలుమలపల్లి రామేశ్వరం గుట్ట పలుచోట్ల రాములోడి కళ్యాణం కమనీయంగా వేద పండితుల ఆధ్వర్యంలో మామిడి తోరణాలతో విద్యుత్ దీపాలతో దేవాలయాలను అందంగా ముస్తాబై వేద పండితుల మధ్య రాములోడి కళ్యాణం కమనీయంగా ఘనంగా నిర్వహించారు. గాజుల అర్జున్ అన్నదాన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి మాజీ చైర్మన్ జువ్వ కృష్ణయ్య గుడి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి**:మండల కేంద్రంలో పరిసర గ్రామాలైన తెలకపల్లి, ఆలేరు, రాకొండ, గౌరెడ్డిపల్లి తదితర గ్రామాలలో బుధవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు

**తిమ్మాజిపేట** : తిమ్మాజిపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీతా రాముల ఉత్సవాన్ని పూజారులు కనుల పండుగగా జరిపించారు. మండల పరిధి లోని పోతిరెడ్డిపల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆవరణలో పూజారి విజయ రాఘవాచారి ఆధ్వర్యంలో పూజారులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణోత్సవాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా తిమ్మాజిపేట నేరేళ్లపల్లి బాజీపూర్ చేగుంట తదితర గ్రామాలలో శ్రీరామ నవమి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

**ఊరుకొండ** :మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ముచ్చర్లపల్లి, రాంరెడ్డి పల్లి, జగబోయినపల్లి, బొమ్మరాజు పల్లి, రాచాలపల్లి, మాదారం, గుడిగాని పల్లి, ఊరుకొండ పేట, జకినాలపల్లి, నర్సంపల్లి, తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణం.. కమనీయంగా.. కన్నుల పండుగగా జరుపుకు న్నారు. బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండోద్కర్ అనితనాగోజి, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, వహీదోద్దీన్, శ్రీని వాసులు, రవీందర్ గౌడ్, అంజయ్య, రామాం జనేయులు, యాదయ్య, సంపూర్ణ, మల్లేష్, ఆలయ సిబ్బంది వరలక్ష్మి, రాధిక, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, అర్చకులు మహేశ్వర్, దత్తాత్రేయ శర్మ, శ్రీనివాస్ శర్మ, ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్, అభిషేక్, ఆంజనేయులు, రఘు, శ్రీనివాసులు, సాయి రెడ్డి, రామకృష్ణ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు,పాల్గొన్నారు.

**కందనూలు** : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీతారామ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు,హైకోర్టు జడ్జి మాధవి లత హనుమంత్ రెడ్డి దంపతులతో శ్రీ సరస్వతీ శిశు మందిరము చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,శివశంకర్ కార్యదర్శి.బాలరాజు ,పాఠశాల అధ్యక్షులు వాస.రమేష్ బాబు, సతీమణి శ్రీమతి రాధా రాణి , కార్యదర్శి శ్రీ.శ్రీనివాస్ గౌడ్ , సహ కార్యదర్శి . ప్రవీణ్ కుమార్ , కోశాధికారి.శేశిరెడ్డి ,సభ్యులు ఆదిత్య , పాండుగారు, ప్రకాష్ గౌడ్ ,ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యా యుల బృందం లలిత, సీమ, శ్రీ రజని, స్వాతి, యశోద, లోకేశ్వరి,కొండయ్య ,పోషకులు సుజాత, స్వాతి పాల్గొన్నారు.

**బిజినేపల్లి** : మిథిలా దేశం జానకీ దేవి (సీతమ్మ), ఆయోధ్య రామయ్యల కళ్యాణోత్సవం కన్నుల పండవగా నిర్వహించారు. మండలంలోని గంగారంలోని పురాతన సీతారాముల అలయంలో బుధవారం శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుహాసన్ రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి దంపతులు, హరీశ్వర్ రెడ్డి దంపతులు పూజ చేశారు.. బిజినేపల్లిలోని అనందగిరి గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతియేటా గంగారంలోని సీతారాముల అలయంలో శ్రీరామనవమి పర్వదినాన నిర్వహిఒచారు.మండలంలోని పాలెం రామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయ లో ఎంపీపీ దంపతులు, చట్టం వెంకన్న స్వామి ఆలయంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ అనంత నరసింహ రెడ్డి దంపతులు, సందడి ప్రతాప్ రెడ్డి దంపతులు, సందడి సరేందర్ రెడ్డి దంపతులు, బిజినేపల్లిలో నరసింహ స్వామి దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆయా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఉచిత అన్నదానం చేపట్టారు.

**పెంట్లవెల్లి**: మండలంలో ని పలు గ్రామాలలో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ దీపకాంతులతో మామిడాకు తోరణాలతో ఆలయాలు అందంగా రూపుదిద్దుకున్నాయి. ఉదయం సీతారాములకు ప్రత్యేక పూజలను నిర్వహించి తర్వాత సీతారాములను గ్రామాలలో ఊరేగించారు. సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పెద్దకొత్తపల్లి** : శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని మర్రి కల్, పెరమాండ్లపల్లి గ్రామాలలోని సీతారామ కళ్యాణం లో బుధవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు భక్తులు ఆయనకు స్వాగతం పలికారు.కార్యక్రమంలో పేరమాలపల్లి మాజీ సర్పంచ్ మానస విష్ణువర్ధన్ రెడ్డి, శివరావు, శ్రీనివాస్ యాదవ్ కవి గాయకుడు గాదరి చంద్రశేఖర్, మరికల్ మాజీ వార్డ్ మెంబర్ కొల్లే ఈశ్వర్, నరేంద్ర చారి, నక్క స్వామి, మారేడు చిన్న యాదగిరి, ఇమాన్ గౌడు, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ** : వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలను శ్రీరామ అన్నమయ్య పురస్కరించుకొని రాముడు - సీతాదేవీల కళ్యాణ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , స్థానిక నాయకులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్ , జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, కృష్ణ , ఎర్ర శీను, అలీ , రషీద్, తిరుపతి రెడ్డి, శ్రీను, నారాయణ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై ఈసీ నిఘా...!

- హద్దు మీరితే వేటు తప్పదు.



నవతెలంగాణ- అచ్చంపేట

లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారాలలో పరోక్షంగా అయినా కానీ ప్రత్యక్షంగా అయినా కానీ పాల్గొనట్లు ఆధారాలుంటే వారిపై ఎన్నికల సంఘం వేటు వేయ నుంది. ప్రభుత్వ ఉద్యోగులు. రాజ కీయ పార్టీల అభ్యర్థులకు ప్రచారం చేయకూడదని నిబంధనలు 1949 సెప్టెంబర్ 17 నుంచి అమలు లోకి వచ్చింది. వారం రోజుల కింద సిద్దిపేట జిల్లాలో రాజకీయ అభ్యర్థి ప్రచార సభలో ఐకెపి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొ న్నారు. కొందరు వీడియోలు ఫోటోలు తీసి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పరిశీలించిన ఎన్నికల సంఘం 106 మందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర జారీ చేసింది. బల్మూరు మండల కేంద్రానికి చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగి తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జతర సభలో పాల్గొన్నాడని, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి మల్లు రవికి ప్రత్యక్షంగా సహకరిస్తున్నాడని కొందరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. అన్ని శాఖల అధికారులు ఎన్నికల సంఘం పరిధిలో పనిచేయవలసి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులకు ఫలితం కావాల్సింది. రాజ కీయ పార్టీలకు, ఎంపీ అభ్యర్థుల ప్రచారాలకు ప్రభుత్వ ఉద్యోగులు పరోక్షంగా కానీ ప్రత్యక్షంగా కానీ పాల్గొనకూడదు అంటూ అధికారులు హెచ్చరిస్తున్నారు. తన అధికారాన్ని ఉపయోగించి కిందిస్థాయి ఉద్యోగులను ఫలానా అభ్యర్థికి ఓటు వేయాలని చెప్పకూడదు. ఫేస్ బుక్, వాట్సప్, ఇతర సోషల్ మీడియాలో రాజకీయ పార్టీలకు అనుకూలంగా, అభ్యర్థులకు అనుకూలంగా పోస్టులు పెట్టిన ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోనుంది. ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండకపోతే... తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది.

## హెల్త్ క్యాంపును విజయవంతం చేయండి

- ఫిజియోథెరపీ డాక్టర్ అన్నెపు నాగరాజు

నవ తెలంగాణ- వెల్దండ

ఈనెల 18న వెంకటరమణ ఆస్పత్రి డాక్టర్ యజమాని విరమళ్ళ శరత్ జన్మదిన పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఫిజియోథెరపీ డాక్టర్ అన్నేపు నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి శ్రీ వెంకటరమణ హాస్పిటల్ కల్వకుర్తి అధినేత డాక్టర్ శరత్ కుమార్ వీరమల్ల డాక్టర్ రంజిత్ కుమార్ వీరమల్ల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నాగరాజ్ తెలిపారు. శిబిరంలో గుండెకు సంబంధించిన టూడిఏకో, ఈసీజీ, షుగర్, బిపి, ఫిజియోథెరపీ, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, మెడ నొప్పులు, నడుము నొప్పులు, పక్షవాతం, చిన్నపిల్లలకు సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన జన్మదిన కేకును కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కి బొకే అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ,కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ ,వేణుగోపాల్ గౌడ్ ,స్వామి, జైపాల్ రెడ్డి, అయూబ్ ఖాన్ ,కొత్త వెంకటేష్ ,దానం జగన్ ,రాజ్ కాళ్ళ రాజు ,ఇబ్రహీం జంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## భగ్గుమన్న పాత కక్షలు

**- కారుతో ఢీ కొట్టి కర్రలతో దాడి చేసి హత్యాయత్నం**

నవతెలంగాణ - తిమ్మాజిపేట



గొరిట గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిని దయాదులు కారుతో ఢీ కొట్టి హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన అజీజ్ అనే వ్యక్తికి జాఫర్ అనే అతని దాయాదితో పొలానికి సంబంధించిన పాత విభేదాలు ఉన్నట్టు తెలిపారు. 2020లో ఇద్దరు ఘర్షణ పడగా కేసు నమోదు అయింది. ఈ క్రమంలోనే మళ్లీ పాత కక్షలు బగ్గుమని బుధవారం ఉదయం స్థానిక పాఠశాల వద్ద కూర్చొని ఉన్న అజీజ్ ను కారుతో ఢీ కొట్టి హతమార్చేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అతను ఎగిరి పడగా అతనిపై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో అతని కాలు విరిగిపోగా స్థానికులు అడ్డగించడంతో దాడి చేసిన వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు దీంతో స్థానికులు మహబూబ్నగర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు పోలీసులు సంఘటన గురించి తెలుసుకొని గ్రామానికి వెళ్లి బాధితునితో ఫిర్యాదు స్వీకరించారు బాధితుని ఫిర్యాదు మేరకు జాఫర్ హాఫీజ్ మతిన్ ల పై అత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం..

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్.**

నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలబడి.. గ్రామాలను అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. శుక్రవారం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేంకటయ్య గౌడ్ పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు గణేష్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, ఎండి.రఫీక్, రాధాకృష్ణ, నరేష్, ప్రసన్నకుమార్, పరశురాములు, కృష్ణ, విజేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

## సీఎం రేవంత్ రెడ్డికి మాదిగల మీద ప్రేమ లేదు

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే నరసింహ మాదిగ

**ఊట్కూర్ :** సీఎం రేవంత్ రెడ్డికి మాదిగలపై ప్రేమ లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీజే నరసింహ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం జరగబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాదిగలకు ఒక సీటు ఇవ్వకుండా మాదిగ అభ్యర్థిని ప్రకటించకుండా నారాయణపేట సభలో మాదిగలపై ఎంతో ప్రేమ ఉన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి నటించడం మాదిగలకు మోసం చేయటం మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు. నారాయణ పేట్ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కట్టుబడి ఉన్నామని మాదిగులకు నామినేట్ పదవులు ఇస్తామని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి మాదిగల మీద నిజంగా ప్రేమ ఉన్నట్లయితే రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఈ పార్లమెంటు ఎన్నికల్లో స్పష్టత ఇప్పించాలని కోరారు. మాదిగలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కంకణం కట్టుకున్నదని ఆరోపించారు.

## కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ




**ధరూర్ :** కాంగ్రెస్ నాయకుల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బాగంగా మల్దకల్ మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పెద్దొడ్డి రామకృష్ణపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి దాడి చేశారని బాధితుడు వాపోయారు. అగ్రవర్ణాలు బీసీలపై పెత్తనం చేసేందుకు ఒక బీసీ నాయకున్ని పెద్దొడ్డి రామకృష్ణపై దాడి చేసినట్లు తెలిపారు. ధరూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిపై మల్దకల్ మండల నాయకుడు పెద్దొడ్డి రామకృష్ణ దాడికి పాల్పడ్డాడని, మల్దకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ ప్రచార రథం ఎక్కే క్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డిపై దాడి చేయడంతో బండ్ల చంద్ర శేఖర్‌రెడ్డికి స్వల్ప గాయాలు కాగా గద్వాల ఆసుపత్రికి తరలి ంచినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. గద్వాల్ ఏరియా హాస్పిటల్‌లో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



**నారాయణపేటటౌన్ :** 19వ తేదీ వరకు ఉష్ణోగ్రత అధికంగా నమోదు కానున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా అంతటా ప్రత్యేకించి నారాయణపేట జిల్లాలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని, రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 20 నుంచి 23 వరకు తెలంగాణలో ప్రత్యేకించి నారాయణపేట జిల్లాలో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. హీట్ వేవ్ రిస్క్ ఎల్లో అలర్ట్‌గా వర్గీకరించబడింది. ఉష్ణోగ్రత మితంగా ఉంటుంది. సాధారణ ప్రజలు వేడిని తట్టుకోగలరు, కానీ ఈ వేడిగాలులు శిశువులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఆరోగ్యపరమైన ఆందోళన కలిగిస్తాయని, హీట్ వేవ్ ఎఫెక్ట్‌ను తగ్గించేందుకు పలు సూచనలు చేశారు. వేడికి గురికాకుండా తక్కువ బరువు, లేత రంగు, వదులుగా, కాటన్ దుస్తులను ధరించాలని, గుడ్డ లేదా టోపీ లేదా గొడుగు ఉపయోగించి తలను కప్పుకోవాలని తెలిపారు. దాహం వేయనప్పటికీ తగినంత నీరు తాగడం వల్ల నిర్జలీ కరణాన్ని నివారించాలని, హైడ్రేటెడ్‌గా ఉండటానికి ఓఆర్‌ఎస్, మజ్జిగ, నిమ్మ నీరు, లస్సీ వంటి ఇంటిలో తయారు చేసిన పానీయాలను తీసుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా, పండించిన వరిని రక్షించుకోవడానికి రైతులు వెంటనే రక్షణ చర్యలను పాటించాలన్నారు. పండించిన వరి గింజలు తడిసిపోని విధంగా నిల్వ చేయాలి. పండించిన వరి గింజలను కప్పడానికి టార్పాలిన్‌లను వినియోగించాలని తెలిపారు.

## ఉపాధి కూలీలకు ..
## 200 పనిదినాలు కల్పించాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు గోవింద్ రాజ్



**మక్తల్ :** జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకులు గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దాసరిదొడ్డి గ్రామంలో ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వసతులైన తాగునీరు, టెంటు, ప్రథమ చికిత్సకిట్స్ తదితర సౌకర్యాలకు నోచుకోకుండా కూలీలు మండు టెండల్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి కూలీలకు ఎలాంటి పనిముట్లు, గంపలు, గడపరలు, పారలు ఇవ్వకుండా ప్రభుత్వం కూలీలకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నదని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రప్రభుత్వం బలోపేతం చేయకుండా నీరుగార్చే విధంగా వ్యవహ రిస్తున్నదన్నారు. కూలీలకు రోజువారి కూలీ 80 నుంచి వంద రూపాయలు మాత్రమే కూలీలకు పడుతున్నాయని, మార్కెట్ ధరలకు అనుగుణంగా ఒకరోజు కూలి రూ.600లు కూలీలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే కూలీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, బూర కొండ వెంకటప్ప, ఆకుల అంజప్ప, కటికెలి కథలప్ప, మంతన్ గౌడ్ నరసింహులు, గుంటే పోలా రంగప్ప, కటికెలి సురేష్ తమ్మ పోల లక్ష్మప్ప, ఊసపోల నాగప్ప, అమ్మనూల సావిత్రమ్మ, మాణిక్యమ్మ, మడుగు జయమ్మ, పెద్దోళ్ల తాయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ బీఎస్పీకే సాధ్యం

- జిల్లా అధ్యక్షుడు ఆకేపొగు రాంబాబు



**ధరూర్ :** భారత రాజ్యాంగ పరిరక్షణ కేవలం బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి బెహెన్ మాయావతికి మాత్రమే సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాం బాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీ.ఎన్.జీ.వో భవనంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు వచ్చాయంటే భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై కపట ప్రేమ కుమ్మరిస్తాయని విమర్శించారు. ఎన్నికల అనంతరం పరోక్షంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటూ పోతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చడంలో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి ఒకవైపు కాంగ్రెస్ ,రాష్ట్రంలో బీఆర్ఎస్ లాంటి పార్టీలు వత్తాసు పలుకుతున్నాయని అన్నారు. మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తే.. బీసీ జనాభా గణాన చేయకుండ భారతీయ జనతా పార్టీ మోసం చేస్తుందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరామ్ మండల సిఫారసులను అమలు చేయాలని నిరసన చేస్తే అప్పటి ప్రధానమంత్రి వీపీసింగ్ కేవలం విద్య,ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. కానీ చట్టసభలలో ప్రవేశానికి నేటికీ బీసీలకు రిజర్వేషన్లు లేవన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగ వ్యతిరేక పార్టీల వల్ల దేశంలోని ప్రజలకుహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లాంటి పార్టీల ద్వారా మానవ మనుగడకు ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరా భావం, మానవ హక్కులు ఉండాలంటే తప్పనిసరిగా బహుజన సమాజ్ పార్టీకి మాత్రమే మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జీ.మణి కుమార్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రేపల్లే రాజు ,గద్వాల నియోజకవర్గ ఇన్చార్జిలు సునంద, బండారి ఏస్ రాజు,గద్వాల నియోజకవర్గ కోశాధికారి ఆకేపొగు వెంకట్,ఎర్రవల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర,ఆంజనేయులు,ఆకేపొగు బీసన్న పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు : ఎస్ఐ



**మక్తల్ :** శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ-2 ఆచారి అన్నారు. పార్ల మెంటు ఎన్నికల సందర్భంగా బుధవారం సాయంత్రం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన బూత్పూర్, రుద్ర సముద్రం గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామన్నారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భావం లేకుండా భరోసా కల్పిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**గట్టు :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి మల్లు రవితో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా గట్టు మండల కేంద్రమైన బస్టాండ్ ఆవరణంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్ల పాలలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నీళ్ల , నిధులు , నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ లక్ష రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. వేలకోట్ల రూపాయలు అప్పుచేసి నాసిరకమైన ప్రాజెక్టులను నిర్మించి రాష్ట్ర ఖజానాలో కాంట్రాక్టులకు దోచి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతులను మోసం చేశారని ఆరోపించారు. మొన్నటి వరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ కేసీఆర్ పాలన విమర్శించి అధికారం కోసమే చేరారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పంచాయతీరాజ్ రూ.4000 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉందని గుర్తు చేశారు. రాష్ట్రం పూర్తిస్థాయిలో అప్పుల్లో కూరుకుపోయిందని , నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం సీఎం రేవంత్ రెడ్డి వేల కోట్లు రూపాయలను వడ్డీ చెల్లించే పరిస్థితి ఉందన్నారు.బీజేపీ మాత్రం ముసుగులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించు కుంటుందని, ప్రతి ఇంటికి రాముని అక్షంతలను పంపి ఓటు వేయాలని ప్రజలను ప్రాదేయపడుతుందని , ప్రజలు బీజేపీ మాటలు నమ్మే పరిస్థితి లేరని అన్నారు. ఎంపీ రాములు పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన తర్వాత గట్టు మండలం పార్ల మెంట్లో మాట్లాడడం లేదన్నారు. నేడు బీజేపీలో చేరి ప్రజలను ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్ని ంచారు. బీఆర్ఎస్ మంత్రిగా ఉన్న సమయంలో గట్టు లిఫ్ట్‌కు 20 టీఎంసీల నిర్మించాలని కేసీఆర్ కు వినిపించిన పట్టించుకోలేదన్నారు. గట్టు మండలం విద్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు, ప్రలోభాలకు లోను కాకుండా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా మల్లు రవిని అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య , అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప , గట్టు ఎంపీటీసీ ఎస్ కృష్ణ , తుమ్మలపల్లి రవి నాయుడు , మాచర్ల వరలక్ష్మి , వెంకటస్వామి గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ద్రోహి సీఎం : ఎమ్మార్పీఎస్

- గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో మాదిగల నిరసన

**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

మాదిగల ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి అని, రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వలేదని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్ర ంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాలల కంటే ఎక్కువ జనాభా ఉన్న మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా.. మూడు ఎంపీ టికెట్లు మాల సామాజిక వర్గానికే ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఎస్సీ రిజర్వుడ్ స్థానా లైన నాగర్ కర్నూల్ మల్లురవి, వరంగల్ కడియం కావ్య, పెద్దపల్లి టికెట్ గడ్డం వంశీకి కేటాయించిన విషయం తెలిసిందేనని అన్నారు. గద్వాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గద్వాలలో పర్యటిస్తున్న సందర్భంగా మాదిగలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిన్నపాడు ఆంజనేయులు, ఎల్కూర్ భాస్కర్ లు మాట్లాడుతూ.. తెలంగాణ లో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న సీఎం, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేశారని, 50 శాతం జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటా యించి



ద్రోహం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదు, రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని, ఇదే ధోరణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పడం కోసం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి ఓటు వేసి మాదిగల అందరూ ఏకమై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని ఎంపీగా గెలిపించి పార్లమెంటుకి పంపుతామన్నారు. ఒక్క సీటుకు కూడా మాదిగలు అర్హులు కారా.. అని ప్రశ్నించారు. కేసీఆర్ మాదిగలకు టికెట్లు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ఎందుకు మాదిగలను దూరం పెడుతోందన్నారు. ఇది కాంగ్రెస్‌కు నష్టం చేస్తుందని, ఎవరో చెప్పిన మాటలు విని మాదిగలకు అన్యాయం చేయొద్దని విన్నవించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించుకొని, తన తప్పును సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలప్ప మాజీ ఎంపీటీసీ, బుచ్చన్న, శంకర్, రంజిత్ కుమార్, మహేష్, నరసింహులు, ఆనంద్, రత్నం, తిమన్న, మేస్త్రి నాగన్న, అయప్ప, మార్కు, ఖాన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణం


**ఊట్కూర్ :** మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీరామ నవమి సందర్భంగా రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహించారు . ఈ సందర్భంగా నూతన దంపతులచే పూజారులు నర్సిం హాచారి, రవి కుమార్ జ్యోషి, వేణుగోపాల్ జ్యోషి సీతారాముల కల్యాణం జరిపించారు. సాయ ంత్రం అంగరంగ వైభవంగా సీతారామ లక్ష్మణలో రథోత్సవం జరిగింది. గ్రామ భక్తుడు చాకలి వెంక టప్ప ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి , దత్తప్ప,అశోక్ రెడ్డి, పొర్ల వెంకటేష్, లొట్టి నర్సింహా, హన్మి రెడ్డి, సప్పటి ఆశప్ప, రామలింగం గౌడ్, ఆనంద్, హెచ్.నర్సింహా, మహేష్ గౌడ్, డి.కృష్ణయ్య, హన్మంతు, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,తిరుపతి,చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే..**

మక్తల్ : మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు స్థానిక ఎమ్మెల్యే దంపతులు, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు , ముత్యాల తలంబ్రాలను మోసుకొని వచ్చి రామ్ లీలా మైదానంలో రాములోరి కల్యాణ మండపంలో అర్చకులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు జలంధర్ రెడ్డి బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఘనంగా సీతారాముల కల్యాణం..**

నర్వ: జిల్లావ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవంగా




నిర్వహించారు.ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్క రించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాము లోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయా లను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసు కొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజా భజంత్రీలు,వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలైన మక్తల్, ఉట్కూర్,మాగనూర్,ధాన్వాడ, మరికల్,నర్వ,కృష్ణ తదితర మండలాలలో రాములోరి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్వ మండల కేంద్రం లోని రామాలయం తో పాటు మండల పరిధిలోని రాయికోడ్, లంకాల్, రాంపూర్, ఉందేకోడ్, కల్వాల్, పెద్ద కడుమూర్, జంగం రెడ్డి పల్లి, యాంకీ తదితర గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించి న అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.దీంతో పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.అలాగే,నర్వ మండల కేంద్రం లోని రామాలయం లో బుధవారం నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి దంపతులు,నర్వ మండల కాంగ్రెస్ నాయకులు కళ్యాణ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకర్గము లోని ఆయా మండలాలను వారు సందర్శించి ఆలయాల్లో పూజలు చేశారు.







## నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి

**నర్వ :** కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం ఉదయం 9:30 గంటలకు నర్వ మండల కేంద్రం లో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి,మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల జెడ్పీ చైర్మన్ లు వనజమ్మ, స్వర్ణ సుధాకర్‌రెడ్డిలతో పాటు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. నర్వ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామాలలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా శ్రీరామనవమి



**ధరూర్ :** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని బూరెడ్డిపల్లి గ్రామంలో దేవాలయంలో ప్రాంగణంలో సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ధరూర్ మండలంలోని ధరూర్ , ఉప్పేర్ , ఓబులోని పల్లి , నీలహళ్లి గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యే క పూజలు, సీతారాములు కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం ప్రతి గ్రామంలో దేవాల యాలలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. రాముల వారి ఆశీస్సులతో రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గంలో రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలకు మంచి గిట్టుబాటు ధర రావాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, హనుమంతు రెడ్డి, విజయ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కర్రెప్ప, నాగన్న, నరేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఓబులోనిపల్లె, నీలహళ్లిలలో..**

ధరూరు మండలంలోని శ్రీరామనవమి సందర్భంగా ఓబులోనిపల్లె, నీలహళ్లి, మాల్ దొడ్డి గ్రామాలలో జరిగిన శ్రీసీతారామ తలంబ్రాల ఉత్సవాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్య క్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు విష్ణు నాయుడు, బలరాం నాయుడు, రంగస్వామి, వెంకట్ రాములు,మీసాల కిష్టన్న, అశన్న,గోపాల్,భంగి పరుష,అంజి,రామంజీ,దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లి :** సీతారాముల కల్యాణంలో ప్రజాప్రతినిధులు, రైతు సంఘం పెద్దలు భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు దేవాలయాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సీతారాముల కల్యాణం పండితులతో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు సీతారాముల ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం గ్రామాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ పర్యవేక్షణలో శాంతి భద్రతలను నిర్వహించారు. దేవాలయాల్లోనూ భక్తులకు అన్నదానం చేశారు.

**మల్దకల్ :** మండలంలోని తాటికుంటలో శ్రీరామనవమి వేడుకలు



ఘనంగా జరిగాయి. గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ పున ప్రతిష్టలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో చంద్రశేఖరరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

**ఆలయంలో పూజలు..**



స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం దేవా లయ చైర్మన్ శాలువాతో ఆయన్ని సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.